News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :341 | ఖమ్మం | ఆదివారం,జనవరి 21, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బీఆర్ఎస్‌ను బొందపెడ్తాం..

## పులి బయటకొస్తే చెట్టుకు వేలాడదీస్తా



వంద మీటర్ల గొయ్యి తీసి అందులో పెడ్తం..
లోక్‌సభ ఎన్నికల్లో నిశానీ లేకుండా చేస్తాం
మీరో మేమో ఎన్నికల్లో తేల్చుకుందాం రండి
నేనేమీ అయ్య పేరు చెప్పుకుని మంత్రిని కాలే
కార్యకర్తగా మొదలెట్టి 20 ఏళ్లలో సీఎంనైన
పులిని మా కార్యకర్తలే చెట్టుకు వేలాడదీస్తరు
ఓడినా బలుపు ఇంకా దిగలే.. ఇగ దింపుతం
కేసీఆర్ పరిపాలన దశాబ్ద కాలపు పీడకల
ఆ కుటుంబం చెర నుంచి విముక్తి కల్పించాం
మూసీ అందాలను తిలకించేందుకు ప్రపంచ
పర్యాటకులు హైదరాబాద్ వచ్చేలా చేస్తా
బ్రిటన్ ప్రవాసుల సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

# ప్రజలెవరూ కరెంట్ బిల్లు కట్టొద్దు..

## సోనియా ఇంటికి పంపండి:కేటీఆర్

- రేవంత్ రెడ్డి లాంటి వారిని పాతికేళ్లుగా ఎంతోమందిని చూశాం!: కేటీఆర్
- బీఆర్ఎస్‌ను 100 మీటర్ల లోతున పాతిపెట్టే మాట పక్కన పెట్టి.. 100 రోజుల్లో హామీలు నెరవేర్చాలని సూచన
- తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడతావ్? తెలంగాణ తెచ్చినందుకా? అని ప్రశ్న
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఏక్‌నాథ్ షిండే కావడం గ్యారెంటీ అని వ్యాఖ్య
- జనవరి నుంచి ప్రజలు కరెంట్ బిల్లులు కట్టకూడదంటూ పిలుపు



**సీకే న్యూస్ హైదరాబాద్ :**'రేవంత్ రెడ్డి వంటి వారిని బీఆర్ఎస్ పార్టీ ఎంతోమందిని చూసింది... పాతికేళ్ళుగా ఎంతోమందిని మట్టికరిపించిం ది... మా పార్టీని 100 మీటర్ల లోతున పాతి పెట్టడం మాట పక్కనపెట్టి... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 100 రోజుల్లో అమలు చేయడంపై దృష్టి సారిం చండి' బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గాల నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండున్నర దశాబ్దాలుగా బీఆర్ఎస్ జెండా రేవంత్ రెడ్డి లాంటి వారిని మట్టి కరిపించిందన్నారు. తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడతావ్? తెలంగాణ తెచ్చినందుకా? తెలంగాణను అభివృద్ధి చేసినందుకా? లేకుంటే మిమ్మల్ని.. మీ దొంగ హామీలను ప్రశ్నించినందుకా? అని నిలదీశారు.లోక్ సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, బీజేపీ కలిసిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## దారితప్పిన చంద్రబాబు హెలికాప్టర్...

# అప్రమత్తం చేసిన ఏటీసీ

- విశాఖ నుంచి అరకు వెళుతుండగా కలకలం
- చంద్రబాబు హెలికాప్టర్ కు ఏటీసీతో సమన్వయ లోపం
- హెలికాప్టర్ రాంగ్ రూట్లో వెళుతున్న విషయాన్ని పైలెట్ కు వివరించిన ఏటీసీ
- వెంటనే వెనక్కి మళ్లిన హెలికాప్టర్



వివరాలు 2లో..

# ఆ సిద్ధాంతాల కోసం ఆఖరి వరకు నిలబడతాను

- ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా షర్మిల నియామకం
- తండ్రి ఆశీస్సుల కోసం ఇడుపులపాయ వచ్చిన వైఎస్సార్ తనయ
- వైఎస్సార్ ఆశయాలన్నీ సిద్ధించాలన్న షర్మిల
- రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు పోరాటం ఆగదని వెల్లడి

వివరాలు 2లో..



## సరిహద్దు రాకపోకలను

# కట్టడి చేస్తాం

- ప్రాణభయంతో భారత్ లోకి వస్తున్న మయన్మార్ సైనికులు... అమిత్ షా స్పందన
- మయన్మార్ లో సైన్యానికి, తిరుగుబాటు దళాలకు భీకర పోరు
- సరిహద్దులు దాటి మిజోరంలోకి ప్రవేశించిన మయన్మార్ సైనికులు

వివరాలు 2లో..

**సీకే న్యూస్ హైదరాబాద్ :**అసోంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఐదు పోలీస్ కమాండో బెటాలియన్ల శిక్షణ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మయన్మార్ నుంచి సరిహద్దులు దాటి దేశంలోకి ప్రవేశిస్తున్న వారిని అడ్డుకుంటామని తెలిపారు. మయన్మార్ పౌరులు భారత్ లోకి యధేచ్ఛగా



# ధరణిపై త్వరలో మధ్యంతర నివేదిక

కాంగ్రెస్ హామీలను నెరవేరుస్తూ వస్తున్నం
కొత్త ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా టైమివ్వాలి
ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతల అసత్యాలు
కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి

**సీకే న్యూస్ హైదరాబాద్ :**ధరణిపై త్వరలో మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని కిసాన్ సిల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి తెలిపారు. గాంధీ భవన్ లో మీడియాదో మాట్లాడిన ఆయన ధరణిపై లోతైన ఎంక్వైరీ జరుగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో భూముల రిజిస్టేషన్ వ్యవస్థ చాలా బాగుంది. దాన్ని అధ్యయనం చేస్తం..విధ్వంసమైన వ్యవస్థను చక్క బెట్టడానికి కొత్త ప్రభుత్వానికి కనీసం సంవత్సరం అయినా సమయం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ హామీలను నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. గతంలో మంత్రిగా కేటీఆర్ దావోస్ పర్యటనలో కాకిలెక్కలు చెప్పారు. ఓటమిని ర్లించుకోలేక బీఆర్ఎస్ నేతలు సత్యాలు మాట్లాడుతున్నారని అన్నారు.




## కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని

# మేమెక్కడా చెప్పలేదు

**సీకే న్యూస్ హైదరాబాద్ :**కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని తామెక్కడా చెప్పలేదన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ప్రాజెక్టుల విషయంతో తప్పు చేసినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని విమర్శించారు. పదేళ్లలో కృష్ణా రివర్ వాటర్

వివరాలు 2లో..



# ఆ సిద్ధాంతాల కోసం ఆఖరి వరకు నిలబడతాను

ఏపీ పీసీసీ నూతన చీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఇడుపులపాయ వచ్చారు. ఇక్కడి ఎస్టేట్ లోని తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద ఆమె నివాళులు అర్పించి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించబోతున్న సందర్భంగా ఇవాళ ఇడుపులపాయలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆశీస్సులు అందుకోవడానికి వచ్చానని వెల్లడించారు. రాజశేఖర్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ అన్నా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు అన్నా ప్రాణంతో సమానం అని తెలిపారు. ఆ సిద్ధాంతాల కోసం రాజశేఖర్ రెడ్డి గారు ఎంతో దూరమైనా వెళ్లేవారని పేర్కొన్నారు. "భారతదేశంలో ఇవాళ లౌకికవాదం అనే పదానికి, బహుజనవాదం అనే పదానికి అసలు అర్థమే లేకుండా పోయింది, రాజ్యాంగానికి అర్థమే లేకుండా పోయింది. ఇలాంటివన్నీ మళ్లీ నెలకొనాలి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు నిలబడాలి... భారతదేశానికి మంచి జరగాలి, వైఎస్సార్ ఆశయాలన్నీ సిద్ధించాలని ఆకాంక్షిస్తున్నాం. అందుకే రాజశేఖర్ రెడ్డి బిడ్డ కాంగ్రెస్ పార్టీలో చేరింది. ఆ సిద్ధాంతాల కోసం ఆఖరి వరకు నిలబడతాను. వైఎస్సార్ కోరుకున్నట్టుగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేంతవరకు... నా పోరాటమే కాదు ఇక్కడ ఏ ఒక్కరి పోరాటం కూడా ఆగదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం" అంటూ షర్మిల ప్రసంగించారు. అనంతరం, మాజీ మంత్రి అహ్మదుల్లాను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అహ్మదుల్లాకు షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, సాకే శైలజానాథ్, పీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు తదితరులు కూడా పాల్గొన్నారు.

# కేఆర్ఎంబీ బోర్డుకి ప్రాజెక్టులు ఇస్తామని మేమెక్కడా చెప్పలేదు

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రానికి ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. తెలంగాణకు గ్రావిటీ ద్వారా రావాల్సిన నీటిని బీఆర్ఎస్ డైవర్ట్ చేసిందన్నారు. కృష్ణా నీటిని ఏపీ తరలించుకుపోతే బీఆర్ఎస్ నోరు మెదపలేదన్నారు. 8 నుంచి 10 టీఎంసీల నీటిని ఏపీ తరలించుకుపోతే ఎందుకు స్పందించలేదన్నారు. కేవలం 2 టీఎంసీల నీటి కోసం ప్రభుత్వం ఇబ్బందులు పడిందన్నారు. ఫ్రీగా వచ్చే నీటిని గత సర్కార్ వినియోగించుకోలేకపోయిందన్నారు మంత్రి ఉత్తమ్. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసి లబ్ధిపొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశాకే సీలేరు ప్రాజెక్టు పోయిందన్నారు. గజ్వేల్ కి ప్రధాని మోదీ వస్తే..కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదన్నారు. సివిల్ సప్లై శాఖను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పుడు సివిల్ సప్లై అప్పులు 3 వేల కోట్లు ఉంటే..ఈ పదేళ్లలో బీఆర్ఎస్ 58 వేల కోట్లకు పైగా అప్పులు చేసిందని చెప్పారు ఉత్తమ్.

# బీఆర్ఎస్‌ను బొందపెడ్తాం..

హైదరాబాద్, : వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎసను చిత్తుగా ఓడించి, వాళ్ల నిశానీయే లేకుండా వంద మీటర్ల గొయ్యి తీసి పాతి పెడతానంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి మీ నాయకత్వమా? మా నాయకత్వమా అన్నది వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోనే తేల్చుకుందాం రమ్మని బీఆర్ఎస్ ముఖ్యనేతలు కేటీఆర్, హరీశ్‌రావులకు సవాల్ విసిరారు. ఈ నెల 26న ఇంద్రవెల్లిలో మొదలు పెట్టి.. రాష్ట్రం నలుమూలలా సుడిగాలి పర్యటన చేయనున్నట్లు రేవంత్ వెల్లడించారు. శుక్రవారం రాత్రి ఆయన లండన్‌లోని ప్రవాస తెలంగాణ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఉద్వేగభరితంగా మాట్లాడారు. తన ప్రసంగంతో లోక్‌సభ ఎన్నికల శంఖాన్ని పూరించారు. అభివృద్ధి, సుపరిపాలన వైపు రాష్ట్రాన్ని నడిపించాలన్న ఆలోచనతో అందర్నీ సమన్వయం చేసుకుంటూ తాము ముందుకు వెళు తుంటే బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారని రేవంత్ మండిపడ్డారు. "అసెంబ్లీ సమావేశాలు మొదలు పెట్టిన రోజే.. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తరా అంటూ బిల్లా రంగాలు మాట్లాడుతున్నరు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతలను బొక్క బోర్లా పడేసి బొక్కలు ఇరగ్గొట్టినా వారికి బుద్ధి రాలేదు" అంటూ కేటీఆర్, హరీశ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. "పులి అంట. ఇంట్ల పండుకున్నదంట.. లేచి వస్తుందంట! నేను కూడా దాని కోసమే చూస్తున్న! బిడ్డా... మా దగ్గర బోను.. వల ఉన్నయి. రమ్మను చెట్టుకు వేలాడగడతరు. ఆ బాధ్యత మా కార్యకర్తలు తీసుకుంటరు. ఆ మాటలేంది? ఆ అహంకారమేందీ? ఆ బలుపేంది? అధికార మదం ఇంకా దిగినట్లు లేదు. వచ్చే ఎన్నికల్లో ఆ బలుపును దించే పని కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటరు" అంటూ వ్యాఖ్యానించారు. తానేమీ ఆషామాషీగా సీఎం కాలేదని, సామాన్యరైతు కుటుంబంలో పుట్టానని, కార్యకర్తగా మొదలెట్టి ఇరవయ్యేళ్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాకు చేరుకున్నానని చెప్పారు. కేటీఆర్ లాగా తండ్రి పేరు చెప్పుకుని మంత్రి అయి, విలాసవంతమైన జీవితాన్ని గడిపేందుకు రాలేదన్నారు. రాష్ట్రాభివృద్ధినే మనసులో పెట్టుకుని తాము పని చేస్తున్నట్లు చెప్పారు. తన పోటీ ఏపీ, తమిళనాడు, కర్ణాటక లాంటి పక్క రాష్ట్రాలతో కాదని రేవంత్ చెప్పారు. తన పోటీ ప్రపంచంతోనేనని స్పష్టం చేశారు. "ప్రపంచంతోనే పోటీ పడే హైదరాబాద్ నగరం, ఐటీ హబ్, ప్రపంచానికే వ్యాక్సిన్లు ఎగుమతి చేసే జినోమ్ వ్యాలీ, అంతర్జాతీయ విమానాశ్రయం, ఓఆర్ఆర్, ఐటీ పార్కు.. ఇంత సంపద పెట్టుకుని ప్రపంచంతోపోటీ పడటం తప్పా?" అంటూ ప్రశ్నించారు. అలాగే పక్క రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తుంటే అభినందించడంలోనూ తాను ముందుంటానన్నారు. రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న ఒక కుటుంబం చెర నుంచి తెలంగాణ తల్లికి విముక్తి కల్పించామని చెప్పారు. దశాబ్ద కాలపు పీడకలగా మారిన కేసీఆర్ పాలనను బంగాళాఖాతంలో విసిరేశామన్నారు. గడిచిన 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో, ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూ వచ్చాను కాబట్టే ప్రజలు తెలంగాణ రాష్ట్ర సీఎంగా తనకు అవకాశం ఇచ్చారన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ప్రవాసులను రేవంత్ కోరారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పరిపాలనపైన దృష్టి పెట్టానని, రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారుల బృందంతో దావోసకు వచ్చానని చెప్పారు. 48 గంటల్లో రూ.40వేల కోట్ల పెట్టుబడులు సాధించడం తమ ప్రభుత్వంపై అంతర్జాతీయ సంస్థలకు, పెట్టుబడిదారులకు కలిగిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. దేశ సరిహద్దు దాటిన తర్వాత రాజకీయాలు మాట్లాడకూడదని అనుకున్నానని, నాలుగు రోజులుగా తండ్రీ, కొడుకు, అల్లుడు కలిసి ప్రజా ప్రభుత్వంపైన చేస్తున్న దాడులు చూశాక రాజకీయాలు మాట్లాడక తప్పడం లేదన్నారు. కుటుంబం కోసం రాష్ట్రాన్ని ఫణంగా పెట్టి రూ.లక్షల కోట్లు దోపిడీ చేసిన వాళ్లు ఇప్పుడు అభివృద్ధి గురించి చర్చ జరగొద్దు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించొద్దంటూ అడ్డం పడుతున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు తెలంగాణ మీద పెట్టిన అప్పు రూ.72 వేల కోట్లయితే.. ఒకే ఒక్క కుటుంబం ఈ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి.. ఆ దరిద్రాన్ని రాష్ట్రం నెత్తిన పెట్టిందన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపించాలన్న లక్ష్యంతోనే ముందుకు వెళుతున్నట్లు ప్రకటించారు.

**థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు**

ఒకప్పుడు థేమ్స్ నది పరిసరాల్లో కలుషిత వాతావరణం ఉండేదని, ప్రజల సహకారంతోఈ నదిని పర్యాటక, వ్యాపార కేంద్రంగా బ్రిటన్ ప్రభుత్వం తీర్చిదిద్దిందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలో మూసీ నది కాలుష్యంతో మురికి కూపంగా మారిందని, థేమ్స్‌తో పోటీ పడేలా మూసీ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో బ్రిటన్ పర్యటనకు వచ్చానని వివరించారు. వచ్చే మూడేళ్లలో మూసీని థేమ్స్ నదిలా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. ప్రపంచంలోని పర్యాటకులందరూ మూసీ నది అందాలను తిలకించడానికి హైదరాబాద్‌ను సందర్శించేలా చేస్తామని రేవంత్ చెప్పారు. గోల్కొండ, చార్మినార్, కుతుబ్‌షాహీ టూంబ్స్ వంటి చారిత్రక వారసత్వ సంపదను ప్రపంచానికి పరిచయం చేసే బాధ్యతను తీసుకుంటా మని ప్రకటించారు. హైదరాబాద్‌కు అంబాసిడర్లుగా మారాలని లండన్ ప్రవాసులను కోరారు. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు 4వేల కిలోమీటర్ల మేరకు పాదయాత్ర చేసిన రాహుల్‌గాంధీ దేశ ప్రజల బాధలు విన్నారని, దాని ఫలితంగానే కర్ణాటక, తెలంగాణల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాయని గుర్తు చేశారు. కేంద్రంలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. భాష, మతం, ప్రాంతం, ఆహారపుటలవాట్ల పేరిట దేశాన్ని చీల్చే ప్రయత్నం కొందరు చేస్తున్నారని, రాహుల్‌గాంధీ దేశాన్ని జోడించే ప్రయత్నంలో ఉన్నారన్నారు.

**బిగ్‌బెన్ సందర్శించిన రేవంత్**

పర్యాటక అభివృద్ధి ద్వారా నగరంలో పేదల ఆదాయం పెంచడం, ఉపాధి కల్పించడం గురించి ఆలోచిస్తున్న సీఎం రేవంత్ శనివారం ఆ కోణంలోనే లండన్‌లో పలు స్మారక కేంద్రాలను, చారిత్రక కట్టడాలను సందర్శించారు. బిగ్‌బెన్, లండన్ ఐ, టవర్ బ్రిడ్జ్ ఎట్ ఆల్ కట్టడాలను తిలకించారు. ఆ దేశ పురోగతిలో పర్యాటక కేంద్రాల పాత్రను అడిగి తెలుసుకున్నారు. సీఎంతో పాటు సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ అమ్రపాలి తదితరులున్నారు.

## ప్రజలెవరూ కరెంట్ బిల్లు కట్టొద్దు..

- మొదటి పేజి తరువాయి

ఏక్‌నాథ్ షిండే కావడం గ్యారెంటీ అన్నారు. ఆయన రక్తమంతా బీజేపీదేనని... ఇక్కడ ఓ చోటా మోదీలా మారారని వ్యాఖ్యానించారు. అదానీ, రేవంత్ రెడ్డిల ఒప్పం దాల అసలు గుట్టును బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

**జనవరి నెల నుంచి కరెంట్ బిల్లు కట్టవద్దు**

జనవరి నెల కరెంట్ బిల్లులను ప్రజలు ఎవరూ చెల్లించవద్దని కేటీఆర్ సూచించారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లును ఉచితంగా ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని గుర్తు చేశారు. కరెంట్ బిల్లులను 10-జన్‌పథ్‌లోని సోనియా గాంధీ నివాసానికి పంపించాలన్నారు. వాగ్దానం చేసినట్టుగా ప్రతి మహిళకు నెలకు రూ.2500ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి వంద రోజుల సమయం ఇస్తున్నామని.. హామీలను అమలు చేయకుంటే వదిలేది లేదని హెచ్చరించారు.

## దారితప్పిన చంద్రబాబు హెలికాప్టర్... అప్రమత్తం చేసిన ఏటీసీ

టీడీపీ అధినేత చంద్రబాబు విశాఖ నుంచి అరకు వెళుతుండగా కలకలం రేగింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దారితప్పింది. చంద్రబాబు హెలికాప్టర్ కు ఏటీసీతో సమన్వయ లోపం తలెత్తింది. చంద్రబాబు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ దారితప్పిన విషయాన్ని గుర్తించిన ఏటీసీ వెంటనే పైలెట్ ను అప్రమత్తం చేసింది. తాము నిర్దేశించిన మార్గంలో హెలికాప్టర్ వెళ్లడం లేదని, రాంగ్ రూట్లో వెళుతోందని ఏటీసీ చంద్రబాబు హెలికాప్టర్ పైలెట్ కు వివరించింది. ఏటీసీ హెచ్చరికలతో చంద్రబాబు హెలికాప్టర్ వెంటనే వెనుదిరిగింది. మళ్లీ సరైన మార్గంలో వెళ్లేందుకు ఏటీసీ అనుమతించడంతో చంద్రబాబు సురక్షితంగా అరకు చేరుకున్నారు.

## శ్రీరంగనాథస్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ

భూలోక వైకుంఠంగా పేరొందిన శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం సందర్శించారు. సంప్రదాయ తమిళ వస్త్రధారణ ధోతి, అంగవస్త్రంతో ఆలయానికి వచ్చిన మోదీ.. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారుల ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను ప్రధాని దర్శించుకున్నారు. ప్రాంగణంలోని ఆలయ ఏనుగుకు మేత అందించి ఆశీర్వాదం తీసుకున్నారు.

కావేరి, కొల్లిదామ్ నదుల మధ్య దీవిలో వెలిసిన వైష్ణవ మందిరమే శ్రీరంగనాథస్వామి ఆలయం.. ఇక్కడ మహావిష్ణువు శ్రీరంగనాథుడిగా భక్తుల పూజలు అందుకుంటున్నాడు. తమిళులు రంగనాథర్ గా స్వామిని భక్తితో కొలుచుకుంటారు. ఆలయ నిర్మాణంలో చోళు లు, పాండ్యులు, హొయసళ రాజులు, విజయనగర సామ్రాజ్య పాలకులు పాలుపంచుకున్నట్లు చరిత్రకారులు చెబుతున్నారు.

కాగా, అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశంలోని వివిధ ఆలయాలను సందర్శిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ప్రధాని శనివారం శ్రీరంగనాథస్వామిని దర్శించుకున్నారు. ఉదయం చెన్నై వచ్చిన ప్రధానికి తమిళులు ఘనంగా స్వాగతం పలికారు. చెన్నైలో ప్రధాని రోడ్ షో గా ముందుకు సాగగా.. రోడ్డుకు ఇరుపక్కలా బారులు తీరిన జనం 'జై శ్రీరాం' నినాదాలతో హోరెత్తించారు. వారందరికీ అభివాదం చేస్తూ ప్రధాని మోదీ ముందుకు సాగారు.

## సరిహద్దు రాకపోకలను కట్టడి చేస్తాం

- మొదటి పేజి తరువాయి

రాకపోకలు సాగించడంపై కేంద్రం పునరాలోచిస్తోందని వివరించారు. బంగ్లాదేశ్ తో సరిహద్దు విషయంలో ఎలా వ్యవహరిస్తున్నామో, మయన్మార్ సరిహద్దు వద్ద కూడా భద్రత ఏర్పాటు చేస్తామని చెప్పారు. మయన్మార్ లో ప్రస్తుతం అంతర్యుద్ధం జరుగుతోంది. సైన్యానికి, తిరుగుబాటు దళాలకు మధ్య భీకరపోరు కొనసాగుతోంది. మయన్మార్ సైనికులు ప్రాణాలు కాపాడుకునేందుకు సరిహద్దులు దాటి భారత్ లో ప్రవేశిస్తున్నారు.

తాజాగా, 600 మంది మయన్మార్ సైనికులు సరిహద్దు రాష్ట్రం మిజోరంలోకి వచ్చారు. ఆశ్రయం కోసం మయన్మార్ సైనికులు వస్తున్న నేపథ్యంలోనే, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పై వ్యాఖ్యలు చేశారు.

## అయోధ్య రామ మందిరానికి ఆఫ్ఘనిస్థాన్ నుంచి ప్రత్యేక కానుక

అయోధ్య రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి సమయం దగ్గర పడుతున్న తరుణంలో... రామ మందిరానికి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. కరుడుగట్టిన ముస్లిం ఛాందసవాద దేశం ఆఫ్ఘనిస్థాన్ నుంచి కూడా అయోధ్యకు ఒక ప్రత్యేకమైన కానుకను పంపించారు. ఈ విషయాన్ని విశ్వహిందూ పరిషత్ ప్రెసిడెంట్ అలోక్ కుమార్ వెల్లడించారు. ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్ లో ప్రవహించే 'కుబా' నదిలోని నీటిని పంపించారని... ఆ నీటిని కానుకగా స్వీకరించామని తెలిపారు. శ్రీరాముడి అభిషేకం కోసం ఈ నీటిని పంపించారని చెప్పారు. కశ్మీర్ నుంచి కూడా ప్రత్యేక కానుక వచ్చిందని అలోక్ కుమార్ చెప్పారు. కశ్మీర్ కు చెందిన ముస్లిం సోదరులు, సోదరీమణులు తనను కలిశారని... రామ మందిర నిర్మాణంపై ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన రెండు కిలోల స్వచ్ఛమైన కుంకుమను అందజేశారని అలోక్ కుమార్ చెప్పారు. మన మతాలు వేరైనా... మన పూర్వీకులు ఒకరేనని వారు అన్నారని తెలిపారు. తాము అత్యంత ఎక్కువ అభిమానించే పూర్వీకుల్లో రాముడు ఒకరని కశ్మీర్ నుంచి వచ్చిన వారు తనతో అన్నారని చెప్పారు. తమిళనాడుకు చెందిన చేనేత కార్మికులు ప్రత్యేకంగా తయారు చేసిన పట్టు వస్త్రాలను రామ మందిరానికి పంపించారని తెలిపారు. నేపాల్ నుంచి కూడా కానుకలు వచ్చాయని చెప్పారు. ఈ కానుకలన్నింటినీ తాను రామ జన్మభూమి ట్రస్ట్ కు అందజేస్తానని చెప్పారు. రాముడి కోసం కుల, మత, ప్రాంతాలకు అతీతంగా కానుకలు వస్తుండటం సంతోషంగా ఉందని చెప్పారు. రాముడికి సేవ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. రాముడి పూజలో తాను కూడా కూర్చుంటానని చెప్పారు.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కృషి: మంత్రి పొన్నం ప్రభాకర్

**సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 20 :** ఈరోజు కాంగ్రెస్ పార్టీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కేవలం శ్రమశక్తి పై ఆధారపడి జీవిస్తున్న ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రతి నెల ఆటో డ్రైవర్ల కు రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అఖిల భారత సంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేకేసీ చైర్మన్ కౌశల్ అమీర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అంద జేసింది. ఈ సందర్భంగా కౌశల్ సమీర్ మాట్లాడుతూ%ౌ% బైక్ ట్యాక్సీవాలను రద్దు చేయాలని, ట్రాన్స్ పోర్టు వ్యవస్థలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇప్పటికే తమ సమస్యలను పలుమార్లు మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. తమ సమస్యలను క్షుణంగా పరిశీలించిన అనంతరం మంత్రి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్‌కు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. మంత్రిని కలిసిన వారిలో కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# పంచాయతీరాజ్ కమిషనర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇంచార్జ్



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి -20 :** దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నేడు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ అనంతరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేశారు , ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ తో పంచాయతీరాజ్, గ్రామ పంచాయతీలకు సంబంధించిన పలు అంశాలపై హనుమంతరావు తో మాట్లాడారు, కలిసిన వారిలో తోగుట ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్ రేణుక

**సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 20:** మెదక్ జిల్లా చేగుంట లోని మడల్ స్కూల్లో బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అంగన్వాడి టీచర్ రేణుక, తాను మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిలు చేయాలని, ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలని తెలియజేశారు

# ఇల్లందు నుండి రాములోరి చెంతకు టి జే ఎస్ నాయకుల పాదయాత్ర



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,** తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ విజయసాఫల్యం పొందిన సందర్భంగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టడం అలాగే ఇల్లందు శాసనసభ్యులుగా కోరం కనకయ్య ఎన్నికైన సందర్భంగా ఇల్లందు నుండి భద్రాచలం శ్రీ సీతారాముల పాదాలచెంతకు మొక్కుబడి పాదయాత్రకు శ్రీకారంచుట్టిన తెలంగాణ జనసమితి (టి జే ఎస్ ) నాయకులు గుండేటి శివ వారి బృందానికి ఆత్మీయ స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించిన బట్టా విజయ్ గాంధీ యువసైన్యం సభ్యులు జింకలగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దాసిరెడ్డిగూడెం శ్రీ సీతారామాలయంలో శుద్ధి కార్యక్రమం.



**సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20 :** యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం శ్రీ సీతారామాలయంలో శనివారం శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బంధారపు రాములు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయాల శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పూజారి పాలోజు పరిపూర్ణాచారి భక్తులు దంతూరి శంకరయ్య బొడిగే అయిలయ్య కోనపూరి లింగస్వామి దంతూరి చంద్రయ్య రాపోలు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి జూపల్లి తో మెడికల్ కాలేజ్ ను సందర్శించిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





- వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురవస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి నాగర్ కర్నూలు మెడికల్ కాలేజ్ ను సందర్శించిన వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వైద్య కళాశాలకు సంబంధించి వచ్చే అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో మౌలిక వసతులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అన్నారు నాగర్ కర్నూల్ జిల్లాలోని శనివారం వైద్య కళాశాల, మెడికల్ కళాశాలలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలోని శాసన సభ్యులు , జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఎప్పటిలోగా భవనం పూర్తి అవుతుంది ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన నాగర్ కర్నూల్ వైద్య కళాశాలలో వచ్చే అకాడమిక్ సంవత్సరంలో మరికొంత మంది వైద్య విద్యార్థులు కొత్తగా చేరనున్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో అవసరమైన మేరకు తరగతి గదులు, హాస్టల్ , ఇతర మౌలిక వసతులు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ తో సమన్వయం చేసుకొని టి.ఎస్.ఎం.ఐ.డి.సి, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుంటూ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేయాలనీ మంత్రులు కోరారు
మెడికల్ కళాశాల విద్యార్థులతో ముచ్చటించారు. అంతకు ముందు జిల్లా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలు, రోగులకు ఇస్తున్న వైద్య సదుపాయం, భోజనం,పారిశుధ్యం పరిశీలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో ఐ.సి.యు. యూనిట్, చిన్న పిల్లల ఎన్. ఐ.సి.యు. , జనరల్ వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వైద్యం అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెను ప్రకారం భోజనం అందించాలని, ఆసుపత్రిలో చాలా ఇరుకుగా ఉన్నందున వాటిని మెరుగు పరచడానికి నిధుల ఆవశ్యకత పై ఆలోచిస్తామనీ ఈ సందర్భంగా మంత్రులు తెలిపారు
ఇక్కడ ట్రామా యూనిట్ కు అవసరమైన సిబ్బంది, నిధుల పై త్వరలో కార్యాచరణ చేపడతామని వారు తెలిపారు ఆసుపత్రిలో అన్ని సాంకేతిక మిషనరీలు ఉన్నాయని కానీ ఐ.సి .యు. లో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయి వైద్యం అందటం లేదని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన మంత్రి త్వరలో చర్యలు తీసుకుంటామని తెలియజేశారు రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు కే. శేఖర్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇతర, జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు

# గుడ్ టచ్ బాడ్ టచ్ అవగాహన సదస్సు పోలంపల్లిలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో

**సీ కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 20 :** చేగుంట మడల్ పోలంపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి అంగన్వాడి టీచర్ అధ్యక్షతన గుడ్ టచ్ బాడ్ టచ్ అవగాహన సదస్సు నిర్వహించిన అంగన్వాడి టీచర్ మమత మాట్లాడుతూ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఒక ఉద్యోగం చేసినప్పుడు. మీ తల్లిదండ్రులకు ఎంతో మంచి పేరు తెచ్చిన వారు అవుతారు అంతేకాకుండా ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లిలు చేయాలి. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారి పైన ప్రభుత్వం చర్య తీసుకోవడం జరుగుతుంది అది చట్ట నిత్యం నేరం అందుకుగాను. ఎవరైనా మన గ్రామంలో బాల్య వివాహాలు జరిపించాలని చూస్తే తమకు కానీ సర్పంచ్ కి కానీ కార్యదర్శి కానీ ఫిర్యాదు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో. అంగన్వాడి టీచర్ మమత ప్రాథమిక పాఠశాల ప్రైమరి స్కూల్. ఉపాధ్యాయురాలు సుమలత భాగ్యలక్ష్మి అంగన్వాడి ఆయమ్మ రజిత పిల్లల తల్లిదండ్రులు %+% యదమ %ఎ% సంధ్య %+% సురేఖ



అవగాహన సదస్సు లో పాల్గొనడం జరిగింది

# రాష్ట్రస్థాయి టచ్ రగ్బీ పోటీలకు మెదక్ జిల్లా నుండి 24 మంది బాల బాలికల ఎంపిక కోచ్ గణేష్



**సీ కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 20:** ఈరోజు చేగుంట మోడల్ స్కూల్ ఆవరణలో జరిగిన మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 టచ్ రగ్బీ పోటీలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 200 మంది క్రీడాకారులు, క్రీడాకారినిలు పాల్గొనగా అందులో నుంచి మంచి ప్రతిభ చూపిన 12 మంది బాలురు 12 మంది బాలికలను రాష్ట్రస్తాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు. బాలుర విభాగంలో మంచి ప్రతి చూపిన క్రీడాకారులు రోహిత్, భరత్, మనోహర్, వంశీకృష్ణ, చరణ్, భాను, విజయ్, మణికంఠ, రాకేష్, బిట్టు, చాణిక్య, అభిచరణ్ ఎంపికవ్వగా స్టాండ్ బైగా సాయి, రెశ్వంత్, హర్షవర్ధన్, కార్తీక్, విశాల్ ఉన్నారని, బాలికల విభాగంలో గాయత్రి, లాస్య, దివ్య, కావ్య, అక్షయ, వర్షశ్రీ, సారిబా, నందిని, అఖిల, వైష్ణవి, వర్ష, రాణి కుమారి ఎంపికవ్వగా స్టాండ్ బైగా వైష్ణవి, సాహితి, లక్ష్మీ ప్రసన్న, అనురాధ, సెలెక్ట్ అయినారని ఆయన తెలిపారు. ఇక్కడ సెలక్ట్ అయిన బాల, బాలికలు ఈనెల చివరి వారంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి, పిడి వెంకటేష్,సతీష్,రఫీ రెఫరీలు బాలరాజ్, చంటి పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జనవరి 20, తల్లాడ సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి నరసింహారావు, స్వాతి దంపతుల కుమార్తె రిత్విక ఓనీల అలంకరణ వేడుక, కుమారుడు సాయి పంచ కట్టు వేడుక శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, తుమ్మలపల్లి రమేష్, యల్లంకి వెంకటేశ్వరరావు హాజరై ఆ చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకర రోశయ్య, గుమ్మా వలరాజు, గొడ్ల రవి తదితరులు ఉన్నారు.



# 22న సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నా.

**మాజీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలి.**

**సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం నేతలు లింగయ్య, లక్ష్మీనారాయణ**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,** సుదీర్ఘకాలంపాటు సింగరేణి సంస్థకు సేవలందించిన మాజీ కార్మికులపట్ల యాజమాన్యం, ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, మాజీ కార్మికులకు సౌకర్యాలు కల్పించడంలో వివక్షత ప్రదర్శిస్తున్నారని సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం రీజియన్ అధ్యక్షులు మాతంగి లింగయ్య, కార్యదర్శి అన్నెం లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఏఐటీయూసీ కార్యాలయం శేషగిరిభవంలో శనివారం వారు మాట్లాడుతూ మాజీ అధికారులకు కల్పిస్తున్న సౌకర్యాలు మాజీ కార్మికులకు కల్పించడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు పెన్షనులో తీవ్ర వ్యతాసం ఉందని, ఇప్పటికి రూ. 200లోపు పెన్షన్ తీసుకునే మాజీ కార్మికులు వున్నారని అన్నారు. ప్రతి మూడేళ్లకోసారి పెన్షన్ విధానంపై సమీక్షించి ప్రస్తుత దలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నామని, అధికారులతో సమానంగా సిపిఆర్ఎంఎస్ రూ. 25లక్షలకు పెంచి మాజీ కార్మికుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించాలని, సింగరేణి ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని, రూ. 20లక్షల గ్రాట్యూటి 2016 జులై నుంచి అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని, ఈ డిమాండ్లపై జనవరి 22వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తున్నామని, మాజీ కార్మికులు, ఉద్యోగులు అధిక శాఖలో



పాల్గొనాలని వారు కోరారు. సమావేశంలో సంఘం నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జె గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతి మధురం అన్ని రోగ సమస్యలకు అమృతం : జమాల్ ఖాన్



**సీ కే న్యూస్ చింతూరు ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 20,**తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా హనుమ కొండలో చింతగట్టు గ్రామంలో మహర్షి గోశాల వద్ద ఏర్పాటుచేసిన ఒక్కరోజు ఔషధ మొక్కల పండుగ శిక్షణ కార్యక్రమం ఎస్సార్ ఎం ఫౌండేషన్ సహకారం తో మహర్షి గోశాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పారంపర్య వైద్య తెలంగాణ రాష్ట్ర సంఘం తరఫున అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నిమ్మలగూడెం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను ఆహ్వానించారు. ఔషధ మొక్కల పండుగ ఒక్కరోజుశిక్షణలో భాగంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి పారంపర్య వైద్యులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్ వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు విచ్చలవిడిగా ఇంగ్లీషు మందులను వాడటంతో రోగాలు తాత్కాలికంగా నయం అయినా కానీ మందుల దుష్పరిణామాలు లోనవుతున్నారని సాధ్యమైనంతవరకు వంటింటి చిట్కాలు చిన్నచిన్న వ్యాధులకు వినియోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. వనమూలికా వైద్యంలో శాస్త్రీయత లేకుండా ఇష్టం వచ్చినట్లు మూలికలను వాడకూడదని అలా వాడితే వ్యాధి నయం కాకుండా వేరే విధంగా వికటించే ప్రమాదం ఉందన్నారు. అతిమధురం అనే మౌలిక అన్ని రకాల మూలిక వైద్యంలో మిశ్రమించి వాడితే అమృతంల పనిచేస్తుందన్నారు . లేకుండా జలుబు దగ్గు వంటి నొప్పులు తలనొప్పి కడుపునొప్పి వంటి చిన్న సమస్యలకు పెద్ద మోతాదులో అల్లోపతి మందులు వాడటంతో ఆరోగ్యం పై వాటి ప్రభావం ఉంటుందని మన పూర్వీకులు వంటింట్లో వాడే దినుసులు ద్వారానే తగ్గించుకున్నారని తెలిపారు. ఆ రోజుల్లో విద్యావంతులు తక్కువగా ఉన్న కానీ ఆయుర్వేదంలో ఎంతో ప్రావీణ్యత కలిగి మొండి రోగాలను కూడా తగ్గించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం జమాల్ ఖాన్ ను శాలువాతో గౌరవ సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ అటవీశాఖ ఉన్నతాధికారి ఎస్ సుజాత రీజనల్ అగ్రికల్చర్ రీసెర్చ్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్ ఉమా రెడ్డి, ఉద్యానవన అధికారితో పాటు పారంపర్య వైద్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సజ్జల రమేష్ కార్యదర్శులు మరియు వనమూలిక వైద్యులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా నాలుగవ విడత ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా హాజరైన గుండాల ఎంపిటిసి.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,** ఎటపాక మండలం గుండాల సచివాలయ పరిధిలో పినపల్లి జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో ఉపసర్పంచ్ అధ్యక్షతన జరిగిన వైయస్సార్ నాలుగవ విడత ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, వైయస్సార్ ఆసరా గత మూడు విడతలకు గాను, సచివాలయ పరిధిలో ఉన్న రెండు పంచాయతీలల్లో, 94 సంఘాలు కలిపి, 1,99,10,938 రూపాయల లబ్ధి పొందినట్లు తెలిపారు. ప్రస్తుత నాలుగో విడత ద్వారా, 94 సంఘాలు కలిపి 66 లక్షల 36000 లబ్ది పొందడం జరిగిందని తెలిపారు. మొత్తం నాలుగు విడతలో కలిపిఈ 94 సంఘాలు కూడా రెండు కోట్ల 66 లక్షల రూపాయల లబ్ధి పొందడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఎటపాక మండలంలో 926 సంఘాలలోని, 8843 సభ్యులకు గాను, 6, 97, 471 లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి,ఉప సర్పంచ్ తోట శశికుమార్,సచివాలయ కన్వీనర్లు, ఎర్ర గొల్ల నరసింహారావు,కాకాని సురేష్,, ముత్తి బోయిన రాము, వార్డు మెంబర్లు, ఏపీఎం స్వామి, సీసీ సత్యనారాయణ,, వెల్ఫేర్ అసిస్టెంట్ కుమారి, వివో ఏలు కళ్యాణి,రమేషు,భవాని,రమాదేవి,విజయలక్ష్మి, ఆసరా సంఘాల లీడర్లు, సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హెచ్ సి ఏ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 స్టేట్ టీం కి సెలక్షన్.

- భద్రాచలానికి చెందినటు వంటి బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**ఇటీవల హైదరాబాదులో జరిగిన హెచ్ సి ఏ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 స్టేట్ టీం కి సెలక్షన్ నిమిత్తం జరిపినటు వంటి దాదాపుగా 5000 మంది క్రీడాకారులలో 170 మంది క్రీడాకారులను ఎంచుకొని అందులో 10 జట్లుగా విభజించి అండర్ 14 స్టేట్ టీం కోసం మ్యాచులు నిర్వహించారు . ఇందులో భాగంగా భద్రాచలానికి చెందినటు వంటి బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు ఎస్. గురువిద్వాన్ మణికంఠ ఒక జట్టుకి కెప్టెన్ బాధ్యతలు నిర్వహించడం చెప్పుకోదగ్గ గొప్ప విషయం. ఎస్. గురువిద్వాన్, కె.మాన్ విత్ అద్భుతమైన ప్రదర్శనతో స్టేట్ టీం కి ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క సెలక్షన్లో స్టేట్ టీం లో దాదాపుగా హైదరాబాద్ క్రీడాకారులు ఆధిపత్యం చెలాయించగా అటువంటి హైదరాబాద్ క్రీడాకారులపై భద్రాచలం చెందిన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు విధ్వంసం సృష్టించి సెలక్షన్లో ముందున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాకి దొరక నటువంటి సెలెక్షన్ మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన భద్రాచలం బెస్ట్ క్రికెట్ అకాడమీ నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎన్నికవ్వడం చాలా గొప్ప విషయం గా ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ యొక్క అండర్ 14 స్టేట్ టీం జనవరి చివరి వారంలో గోవాలో జరగబోయే సౌత్ జోన్ టో ర్నమెంట్ కు సన్నద్ధం జరుగుతున్నది. ఈ సౌత్ టోర్నమెంట్లో ఏడు జట్టులు పాల్గొనడం జరుగుతున్నది ఈ ఒక్క టోర్నమెంట్ సౌత్ ఇండియా టోర్నమెంట్ గా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి మన భద్రాచలానికి చెందిన బెస్ట్ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు ఎస్.గురువిద్వాన్ మణికంఠ, కె.మాన్విత్ యాదవ్ లు స్టేట్ టీం సెలెక్ట్ అయి సౌత్ ఇండియా టోర్నమెంటు ఆడబోతున్నటువంటి వీళ్లిద్దరికి మన భద్రాచలం ప్రజల తరఫున సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో వీళ్ళు విజయం సాధించాలని మన ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తి భావాలతో ఆధ్యాత్మికంగా విధి విధుల్లో అయోధ్య అక్షింతలు పంపిణీ

- సోలిపూర్ గ్రామంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకుడు పులిమామిడి రాకేష్ గౌడ్



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 20 :( సి కె న్యూస్ )**ఈ నెల 22వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాస్థలతో అయోధ్య లో జరిగే శ్రీరామ మందిరం ప్రారంభించనున్న నేపథ్యంలో దేశమంతా ఇంటింటికి అయోధ్య అక్షింతలు చేరుకున్నాయి.రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలో సొలిపూర్ గ్రామంలో శ్రీ రామ భక్తులు ఇంటింటికి పరమ పవిత్రమైన అక్షింతలు గ్రామంలోని పురవీధులలో ఆధ్యాత్మికంగా పంపిణీ చేయడం జరిగింది.అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి పూజిత అక్షింతలను వాటిని ఇంట్లో పెట్టి పూజలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో మని పంతులు , పులిమామిడి రాజేష్ గౌడ్ , నందు యాదవ్ , అనిల్ (టిల్లు , మునుర్ శ్రీనివాస్ , మాజీ వార్డు సభ్యులు సింగపాగా లక్ష్మయ్య , భారత్ , అభి , మహేష్ గౌడ్ ,కుమ్మరి శేఖర్ ,హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలి...





జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 20:**18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు.శనివారం నాడు ఆయన భువనగిరి పట్టణంలోని బాహర్ పేట్ 83, 85, 93, 94, 96 పోలింగ్ కేంద్రాలలో, బీబీనగర్ లోని 139,140, 141 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు క్యాంపులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈరోజు, రేపు ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని, ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారని, అర్హులైన, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు నమోదుకు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.అధికారులు ఆబ్సెంట్, మరణించిన ఓటర్లను, ఫామ్ 8 మార్పులకు సంబంధించి నిబంధన ప్రకారం పరిశీలించి తొలగించాలని తెలిపారు. కొత్త ఓటర్ల నమోదుకు అవగాహన కల్పించాలని, 18 సంవత్సరాల యువ ఓటర్లను క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు. జనవరి 25 వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా క్షేత్రస్థాయిలో ఓటరు నమోదుకు ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.కార్యక్రమాలలో తహసిల్దార్లు అంజిరెడ్డి, శ్రీధర్, బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

## సీరోల్ లో ఎసారెస్పి కాలువ మళ్ళింపు ప్రయత్నంను పూర్తిగా నిలిపివేయాలి

- SRSP E.E కి ఫిర్యాదు చేసిన రైతులు .
- ప్రభుత్వం అనుమతులు లేకుండా భూమి సర్వే చేసిన సర్వేయర్, %ూా.జు% అధికారులుపై ప్రభుత్వం,వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి తేజవత్ అభినాయక్, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, బాధిత రైతులు డిమాండ్ చేశారు .

**సి కే న్యూస్ :**మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం కేంద్రంలో ఎసారెస్పి కాలువ మళ్ళింపు ప్రయత్నంను కుట్ర పూరితంగా ప్రభుత్వం, రైతులు నుండి ఏవిధమైన అధికారిక అనుమతులు లేకుండా కాలువ మల్లి%శీ%పు చర్యలను వెంటనే నిలిపివేయాలని బహుజన సమాజ్ పార్టీ బాధిత రైతుల ఆధ్వర్యంలో %ూా=న్రూ జు.జు% కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు సమక్షంలో %దీ్రూా% పార్టీ జిల్లా ఇంచార్జి తేజవత్ అభినాయక్ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ విధమైన అధికారిక అనుమతులు లేకుండా %ూా=న్రూ జు.జు% వ్యక్తిగతం గా మౌకిక అనాదికార ఆదేశాలు ఇవ్వడం వెనుక దాగివున్న మాతలబు ఏంటో రైతులకు, ప్రజలకు, ప్రభుత్వం కు సమాధానం చెప్పాలని ప్రశ్ని%శీ%చారు .%జు.జు% వ్యక్తిగత%శీ% గా అనాదికారిక%శీ%గా ఇచ్చిన మౌకిక ఆదేశాలు ప్రకారం %ూా=న్రూ ూజు% రాజమణి, సర్వేయర్ తిరుమల రావు వ్యవసాయం భూముల్లో అనధికారికంగా సర్వే చేసి రైతులను మానసిక వేధింపులు చేయడ%శీ%, భయభ్రాంతులకు గురిచేయ్యటం చట్టం విరుద్ధమైన చర్యలకు పాల్పడటమే అని కనుక సదురు అధికారులను వెంటనే సస్పెండ్ చేసి కేసులు పెట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని బాధిత రైతులు, పార్టీ నాయకులు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఎసారెస్పి కాలువను గతంలో 2002 వ సంవత్సర%శీ%లో ప్రభుత్వం, రైతులు అనుమతితో వారికి తగిన విదంగా నష్టపరిహారం చెల్లించి సదురు కాలువను ఏర్పాటు చేసి గుండ్ల కుంట చెరువు, సీరోల్ చెరువు లోకి కాలువ నీళ్లు పోయేవిదంగా నిర్మాణాలు చేపట్టారు అని వారు అన్నారు. గతంలో ప్రభుత్వం, నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత ఎసారెస్పి కాలువ ఉన్న తర్వాత ఇప్పుడు అదే కాలువను కొంతమంది రెడ్డి సామజిక వర్గం వారి స్వార్థప్రయోజనాల కొరకు ఎసరెస్పి కాలువ మల్లింపు చేయడానికి స్థానిక రెడ్డి సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ పదవికాలం ముగించక ముందు ఈ ఘనకార్యన్ని చక్కపెట్టుకోవాలి అని విశ్వాప్రయత్నాలు చేస్తూ తోటి రెడ్డి సామాజిక బందు వర్గానికి మేలు చేయడానికి కొంతమంది అమాయక రైతులను, వ్యక్తులను అడ్డుపెట్టుకొని నానా తంటాలు పడుతున్నారు అని ఆరోపించారు.రెడ్డి వర్గం వారు చేతనైతే దమ్ముంటే ఎసారెస్పి కాలువ ప్రక్కనే వారి అనుచరులకు సంబందించిన బెంచారాయి భూములు ఉన్నాయని ఆ భూములు నుండి కాలువ మళ్ళింపు చేయాలనీ డిమాండ్ చేశారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అనుచరులు భూములు కు ఒక న్యాయం వేరే వాళ్ళ భూములకు ఒక న్యాయం ఎలా చేస్తారో సమాధానం చెప్పాలని అన్నారు.రెడ్డి సామాజిక వర్గం వారు అధికారులతో కుమ్మక్కై అనధికారికంగా చట్ట విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలు చేశారు. రైతులు, ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని వారే సరైన సమయంలో తగిన గుణపాఠం చెప్తారు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కాలువ మళ్ళింపు నిలిపివేయాలని రైతులు కోరుకుంటున్నారు.లేనిపక్షంలో రైతులు %దీ్రూా% పార్టీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తాము అని ప్రభుత్వం ను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ జిల్లా కార్యదర్శి ఐనాల పర్శరాములు డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు భాషిపంగు మహేందర్, మండలం అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి రైతులు బెజ్జనబోయిన పెద్ద



లింగన్న,చిన్న లింగన్న రాం ఉప్పలయ్య, ,మందడి రాజేష్, వల్లపు నరేష్, పత్తి సహదేవ, కృష్ణ సంపత్, సురేష్,రవి,తదితరులు పాల్గొన్నారు.సీరోల్ గ్రామంలో ఉన్న పాత ఎసారెస్పి కాలువను దారి మళ్ళించడానికి మాకు ఏవిధమైన ప్రభుత్వం అనుమతులు లేవు.లి%ూా=న్రూ జు.జు %ఎసారెస్పి (ఈ.ఈ) %జు.జు% ని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న ఎసారెస్పి కాలువ బాధిత రైతులు ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ %జు.జు% ని ఎసారెస్పి పాత కాలువను దారి మల్లించడానికి %ూజు%,సర్వేయర్ ను మౌకిక ఆదేశాలు ద్వారా వ్యవసాయం భూములులోకి పంపి సర్వే చేపించడానికి మీవద్ద ఏ విధమైన ప్రభుత్వం అనుమతులు ఉన్నాయో తెలియజేయాలని వివరణ కోరగా వారు తమ వద్ద ఏవిధమైన అధికారిక అనుమతులు లేవు అని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా ఇచ్చిన అనుమతులు లేకుండా భూముల్లో సర్వే చేయడానికి ఏ అధికారంతో వారిని పంపించారు అని వివరణ కోరగా ఏ అనుమతులు లేవు అని వారు కేవలం చూసి రమ్మని పంపించాను అని కాలువ త్రవ్వడం లేదుగా అని పొంతన లేని చట్ట విరుద్ధమైన సమాధానం ఇచ్చారు అని అన్నారు.రైతులు అంగీకారం ప్రభుత్వం అనుమతులు లేకుండా తాము కాలువ మళ్ళింపు చేయలేము అని అన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో దేవాలయాల స్వచ్ఛ అభియాన్ కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**జనవరి 22న అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ జరగనున్న నేపథ్యంలో దేశంలోని హిందూ దేవాలయాలను పరిశుభ్రం చేయాలనీ మన ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇచ్చిన దేవాలయాల స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, అల్లూరి సీతారామరాజు కాలనీలో గల శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు మాట్లాడుతూ...

దశాబ్దాల కాలంగా సమస్యగా ఉన్న అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ఠ జరుపుకోవడం సంతోషాదాయకమని, రామమందిర నిర్మాణం ప్రజల చిరకాలవాంఛగా ఉందని, ప్రధాని మోదీ వల్ల ఇది సాధ్యమయిందని పేర్కొన్నారు. ప్రతిరోజు ఇంట్లో ఎలా శుభ్రంగా ఉంచుకుని పూజచేస్తామో, అలాగే దేవాలయాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రామమందిరాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా దేవాలయాలను శుభ్రం చేసే కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.

భద్రాచలం బీజేపీ మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, మండల కార్యదర్శి కనసాని శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, సూరత్ సుదర్శన్, ఎబివిపి నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలుష్యం కోరల్లో చిక్కుకున్న మమ్మల్ని రక్షించండి.

- ఎమ్మెల్యే రాగమయికి అంబేద్కర్ కాలనీవాసుల వినతి.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీకి అతి చేరువుగా నిర్మించిన సైలో బంకర్ (ట్రైన్ లోడింగ్ పాయింట్) నుండి వెలువడే బొగ్గు దుమారం కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న కాలనీవాసులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ను కలిసి తమగోడు వెళ్లబుచ్చారు.
ఈ కాలుష్యంతో చాలామంది శ్వాసకోశ వ్యాధులు, లివర్ ఇన్ఫెక్షన్, చర్మవ్యాధులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, త్వరితగతిన సింగరేణి యాజమాన్యంతో చర్చించి కాలుష్య నివారణ చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యాజమాన్యంతో మాట్లాడి కాలుష్య నివారణకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మారోజు శ్రీను, మారోజు నాగేశ్వరరావు, వేము సందీప్, పాలకుర్తి ప్రభుదాస్, కొండా నాగరత్నం, పాలకుర్తి రజిని, వాడపల్లి నాగమణి, జంగం సుగుణ, మారోజు రమేష్, కోటిరెడ్డి, వాడపల్లి సుందర్ రావు, పాలకుర్తి రాకేష్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ కి అవకాశం ఇవ్వడం సంతోషం
- ధర్మాజీ గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 20:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా పార్టీలోనే ఉంటూ కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ధర్మాజీ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా వినూత్నంగా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆనాడు అభ్యర్థిగా ఓడినా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం బల్మూరి వెంకట్ చేసిన సేవలను పార్టీ గుర్తించిందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి, టికెట్ రాకపోయినా, కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేసిన వ్యక్తి బల్మూరి వెంకట్ అని అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం బల్మూరి వెంకట్ కు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా బల్మూరి వెంకట్ చేసిన సేవలకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ గా అవకాశమిచ్చి గౌరవించిందన్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు. రాజేష్ నాయక్ పై అక్రమంగా కేసు పెడితే చూస్తూ ఊరుకోం



**సికె న్యూస్ :** ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్. రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్. పాల్వంచ. నియోజవర్గంలో లంబాడీ హక్కుల పోరాడ సమితి రాష్ట్ర అధ్యక్షుడు. గుగులోతు రాజేష్ నాయక్ పై కొత్తగూడెం డి ఎం హెచ్ ఓ. డాక్టర్ . శిరీష కేసు నమోదు చేయటానికి. లంబాడి హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు. దశరథ్ నాయక్. రాష్ట్ర కార్యదర్శి. కృష్ణా నాయక్. తీవ్రంగా ఖండించారు.

వారు మాట్లాడుతూ. గతంలో కొత్తగూడెం డిఎంహెచ్ఓ గా. భాస్కర్ నాయక్ కు నియమించడం జరిగింది. అతను మార్చేసి ఏ అర్హత లేకుండా. కొత్తగూడెం. డి ఎం హెచ్ ఓ గా శిరీష. అప్పటి హెల్త్ డైరెక్టర్. గడాల శ్రీనివాసరావు . శిరీష ను డీఎంహెచ్ఓ గా ప్రకటించడం జరిగినది. కారణం లేకుండా ఒక గిరిజన డాక్టర్ కు సాధారణ డాక్టర్ గా ప్రకటించడం. ఏమిటని ప్రశ్నిస్తే. ఏమి సమాధానం చెప్పకుండా. నంగార బేరి లంబాడీ హక్కుల పోరాడు సమితి రాష్ట్ర అధ్యక్షుడు. రాజేష్ నాయక్. ప్రశ్నించినందుకు. అతనిపై కేసు నమోదు చేయడం జరిగినది. అదే కనుక కేసు నమోదు అయితే చూస్తూ ఊరుకోమని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు. చేస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించి రాజేష్ నాయక్ పై కేసు లేకుండా. చేయాలని. వారు ఈ ప్రభుత్వానికి కోరారు.

# గణతంత్ర దినోత్సవాన్ని ఘణంగా నిర్వహించాలి.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**
మణుగూరు ఏరియా పివి కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించబడే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సంబందిత అధికారులతో భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ గ్రౌండ్ లోని నిర్వహించే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వీక్షించే వారికి, అన్నీ పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే వారికి త్రాగు నీటి సదుపాయం, వాళ్ళు కూర్చోవడానికి టెంట్లు, పాఠశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడలాని తెలిపారు.
అలాగే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించెందుకు సంబందించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని సంబందిత అధికారులను సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వీసం కృష్ణయ్య , ఏజిఎం (సివిల్) డి వేంకటేశ్వర్లు, డిజిఎం పర్సనల్ ఎస్ రమేశ్ , ఎస్ఈ (ఈ,ఎం) శోభన్ బాబు, ఈఈ( సివిల్) డి.వి.ఎ.స్ఎ.న్ ప్రవీణ్ , సివిల్ అధికారులు ,సివిల్ సుపర్వైజర్ అజయ్, ఫిట్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారని అధికారి ప్రతినిధి డిజిఎం పర్సనల్ ఎస్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎస్సీ బిసి మైనార్టీలు నిరుపేద ప్రజలకు డబల్ బెడ్ రూముఇల్లు ఇయ్యాలి.

- దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజ్ డిమాండ్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**
స్థానిక ఏఎంసి కాలనీ లో దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు మాట్లాడుతూ..... అంటరానితనం పేదరికం ఇంక కొనసాగుతుందని ఈ రాష్ట్రంలో పేదవాడు ఉంటానికి రెండు సెంట్లు జాగలేక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం ప్రవేశ ప్రవేశపెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భద్రాచల పట్టణంలో నిరుపేద ప్రజలు అద్దె ఇంట్లో ఉంటూ నెలకి 4000 కడుతూ జీవనం సాగిస్తున్న బడుగు బలహీన వర్గాల ప్రజలను ప్రభుత్వం ఆదుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ ప్రభుత్వంలోనైనా బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని అర్హులైన పత్తి



కుటుంబానికి డబల్ బెడ్రూం ఇళ్లను ఇవ్వాలని అయినా ఆవేదన వ్యక్తం చేశారు స్వతంత్రం వచ్చి 75 ఏళ్ళు ఐనా పేదరికం పోలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ది జయమ్మ, చీకటి దశంబాబు, బల్లెం ఉదయ్ కాంత్,ప్రమీల,రాజు, అందు నరేష్,డేగల రాజు,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత రమేష్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు..



**సీ కే న్యూస్ :** కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, కూసుమంచి మండలం గుర్వాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించించారు. ఇటీవలే తీవ్ర జ్వరంతో బాధపడుతున్న రమేష్ రెడ్డికి జ్వరం తీవ్రత అధికమవడం, రక్తకణాలు పడిపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, మంకెన వాసు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీమలదారి గోపి, ముద్రబోయిన సత్యనారాయణ తదితరులు ఖమ్మం లోని ఆసుపత్రికి వెళ్ళి రమేష్ రెడ్డి ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ఐక్యమత్యంగా ఉంటే రాజ్యాధికారం సాధ్యమవుతుంది...





ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 20:** యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరిలోని లింగా బసవ గార్డెన్స్ లో శనివారం రోజు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు కురుమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమలంతా బీర్ల ఐలయ్య గారిని డప్పు,డోల్ల కోలాటాల మధ్య స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ గొల్ల కురుమలంతా ఏకం కావాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలకుఅథితంగా మన గొల్ల కురుమబిడ్డలను గెలిపించుకోవలని కోరారు. మనమంతా ఐకమత్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమైవుతుందన్నారు. గొల్ల కురుమ బిడ్డలంతా చదువుకోవాలన్నారు. చదువు ఉంటేనే అటు వ్యాపారంలోగాని,రాజకీయరంగంలో గాని,ఇతర రంగాల్లో ముందుఉండటానికి కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,గొల్ల కురుమ కులస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ లో విజయవంతమైన ఫోటో వర్క్ షాప్

- FUJIFILM కెమెరా వారి ఆధ్వర్యంలో
- ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్రం ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్





**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 20 :( సి కె న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోనీ పద్మశాలి భవనంలో నిర్వహించిన ఫుజీఫిల్మ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ దీనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్రం ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై కెమెరాలకు సంబంధించిన ఎన్నో మెలుకువలు కెమెరా విశిష్టత గురించి చాలా స్పష్టంగా వివరించడం జరిగింది. హుస్సేన్ సార్ చెప్పినంత సేపు హాజరైన ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ చాలా ఇంట్రెస్ట్ గా చెప్పిన ప్రతి విషయం శ్రద్ధతో విన్నారు. ఈ వర్క్ షాప్ మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని ఫోటోగ్రాఫర్స్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మరియు కేశంపేట,ఫరూక్ నగర్, కొత్తూరు,నందిగామ, కొందుర్గు, చౌదరిగుడా, మండలాల నుండి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ పాల్గొన్నారు

# ఈరోజు శంకరపల్లి మండల్ పల్లి గ్రామం లో విద్యార్థులకి కరోనా కిట్ పంపిణీ



**శంకర్పల్లి జనవరి 20 సి కే న్యూస్ :** శంకర్పల్లి మండలం దొంతన్పల్లి గ్రామం గవర్నమెంట్ స్కూల్లో కరోనా కిడ్స్ మరియు విద్యార్థిని విద్యార్థులకు నిత్యవసరాలు పుస్తకాలు స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమంను ఏర్పాటుచేసిన ఎండి అజీజ్ రసూల్ గారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేనా బీమ్ భరత్ గారి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది మరియు గ్రామ పరిశుద్య కార్మికుల మహిళలకు చీరలు అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి శంకర్ పల్లి మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి దొంతనపల్లి సర్పంచ్ అశ్విని గారు ఎండి అజాస్ వై ప్రకాష్ గుప్తా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాలయంలో శుద్ధి కార్యక్రమం .



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా ఈ రోజు వలిగొండ మండల కేంద్రంలోని సీతారామాలయంలో శనివారం శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠాపన సందర్భంగా ఆలయాల శుద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రంగాచార్యులు బుంగమట్ల కిష్టయ్య గోధ శ్రీనివాస్ రేగురి అమరేందర్ భక్తులు గందమల్ల మల్లమ్మ కిరణ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారి పైన పడుకొని నిరసన వ్యక్తం చేసిన రైతులు

- "చెప్పుకోడానికే పరిధిలోని పాలెం ప్రాజెక్ట్"
- "సాగు నిరుకి సహకరించని పాలెం ప్రాజెక్ట్ అధికారులు"
- "రైతు కష్టం గురించి కాంగ్రెస్ ప్రభుత్వానికే గుర్తు చేయాల్సిన పరిస్థితి నెలకొంది"
- "గిరిజన నవనిర్మాణ సంఘ నాయకులు కుర్సం నరసింహమూర్తి"



"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని గిరిజన రైతులకు సాగు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని అధికారిని నిలదీసిన... ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం వందల ఎకరాల్లో వేసిన పంటలు నీళ్లు లేక ఎండి పోతున్నాయని సంబంధిత ఏఈ, డీఇ లను గిరిజన రైతులు ఎన్ని సార్లు వేడుకున్న ఫలితం లేక రైతులు రోడ్డు ఎక్కి ధర్నా చేయాల్సి వచ్చిందని సర్పంచ్ నర్సింహా మూర్తి అన్నారు. శనివారం బర్లగూడెం పంచాయతీ రైతులు సాగు నీళ్లు ఇవ్వాలని ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో రెండు గంటల పాటు భారీ రాస్తా రోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహా మూర్తి, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు మాట్లాడుతూ ఆదివాసీ రైతులు కాబట్టే అధికారులు సాగు నీళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వారు తెలిపారు. వందల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన మధ్యతరహా ప్రాజెక్ట్ నీళ్లు అన్ని వృధాగా గోదావరిలో కలుస్తున్నాయని ఆరోపణలు చేశారు. చిన్న గంగారం దెగ్గర అనేకసార్లు కాలువ తెగితే అధికారులు పట్టించు కోలేదని అన్నారు. రైతులు చేసేది ఏమిలేక దిక్కు తోచని స్థితిలో తమ సొంత డబ్బులు పెట్టుకొని పలుమార్లు కాలువ నిర్మాణం చేసుకున్నారని తెలియజేసారు. గత కొన్నేళ్లుగా ప్రధాన కాలువ నిర్వహణ పనులు అధికారులు చేపట్టక పోవడం తో రామవరం చిరుతపల్లి దెగ్గర అధికంగా మట్టి పూడిక వచ్చి దిగువ ప్రాంతం లో ఉన్న రైతులకు సాగు నీళ్లు రావడం లేదని అన్నారు. రైతులు పలుమార్లు సహాయ కార్య నిర్వాహక అధికారి భైరి కార్తీక్ ని పూడిక తీయించమని కోరితే మీ సొంత డబ్బులు పెట్టుకొని పూడిక తీపించు కోమని చెప్తున్నారని పేద రైతులు వాపోతున్నారని అన్నారు. అప్పు చేసి జేసీబీ సహాయం తో కొంతమేరకు పూడిక తీపించు కున్నట్లు తెలిపారు. ఇంకా రెండు వందల మీటర్లు మట్టి పూడిక వచ్చిందని అది తొలిగిస్తే నీళ్లు వస్తాయని ప్రాజెక్ట్ అధికారి కార్తీక్ చెప్తే పట్టించు కోవడం లేదని అన్నారు., వేసిన పంటలన్ని నీళ్లు లేక ఎండి పోతున్నాయని సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కే దుస్థితి తీసుకొచ్చారని అధికారుల తీరుపైన వారు మండిపడ్డారు. వానాకాలం 4700 ఎకరాలకు, యాసంగి లో 2200 ఎకరాలకు నీళ్లు అందిస్తున్నట్టు అధికారులు తప్పుడు లెక్కలు చూపుతూ ప్రజలను తప్పు త్రోవ పట్టిస్తున్నారని విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. ఎండి పోతున్న పంటలకు తక్షణమే నీళ్లు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. రెండు గంటల వ్యవధిలో ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడటం తో ఎస్ ఐ తిరుపతి రావు, ఎంపీడీఓ అడ్డురి బాబు అక్కడికి చేరుకొని ఆందోళన కారులను విరమంచాలని కోరినారు . కానీ రైతులు సంబంధిత అధికారి వచ్చి నీళ్లు ఇస్తామని హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామని రోడ్డు మీదే పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు. దీనితో ప్రాజెక్ట్ ఏఈ భైరి కార్తీక్ రైతుల దెగ్గరికి వచ్చారు. పూడిక తీసి, నీళ్లు ఇవ్వమంటే ఎందుకు ఇవ్వడం లేదని రైతులు ఆయన్ని ప్రశ్నించగా , ఇందుకు బదులుగా సహాయ కార్యనిర్వాహన అధికారి భైరి కార్తీక్ తన చేతిలో ఏమి లేదని బదులు ఇచ్చారు. ప్రాజెక్ట్ నిర్వహణ కోసం కొంత నిధి కేటాయిస్తారని, అందులో నుండి అత్యవసర విధానం లో కొంత ఖర్చు చేసి నీళ్లు ఇవ్వమని కోరినప్పటికి ప్రాజెక్ట్ అధికారి మౌనం వహించారు. అధికారి తీరుపైన రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ బాబు, ఎస్సై తిరుపతి రావు హామీ మేరకు రైతులు ఆందోళన విరమించారు. అట్టం సత్యం, ఇర్ప బాబు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, వాసం నారాయణ, రమేష్, శివ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అయోధ్యలో రామ మందిరం నిర్మాణంతో హిందువుల చిరకాల కోరిక నెరవేరింది

- చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ ప్రధానఅర్చకులు రఘుపతిరావు
- ఈనెల 22న దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పల్లకి సేవ, అఖండ దీపారాధన, అన్నదాన కార్యక్రమాలు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 20:( సి.కె న్యూస్) రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలో సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడి జన్మభూమి అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణంతో దేశ ప్రజల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు.అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన చారిత్రాత్మక ఘట్టమని, దాన్ని వీక్షించేందుకు దేశ విదేశాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈనెల 22న సోమవారం అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు పండుగగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సోమవారం నాడు దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ సీతారాముల పల్లకి సేవ, అన్నదాన కార్యక్రమం ఉంటాయని, అదేవిధంగా సాయంత్రం అక్కడ దీపారాధన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిలో సాయంత్రం ఐదు దీపాలు వెలిగించాలని అన్నారు. అదేవిధంగా అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి సంబంధించిన విషయాలను తన ప్రవచనల ద్వారా భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న భజన భక్త బృందం సభ్యులకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలంగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, లక్ష్మణ్, క్యాసెట్ శ్రీనివాస్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, జనార్దన్ రెడ్డి, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్ , రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగినేని ప్రోలు రెడ్డిపాలెం అభివృద్ధికి సహకరించాలి.

- కాంగ్రెస్ నాయకులు.
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గ్రామంలో పలు సమస్యల ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు . గ్రామంలోని అంతర్గత రహదారులు ,డ్రైనేజీ, పంట పొలాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి మంచినీటి సదుపాయం చెరువుల పునరుద్ధరణ, విద్యుత్ లైన్లు స్తంభాలు తోపాటు గ్రామంలోని ఇళ్ల మీదకు వెళ్లి 33 కెవి విద్యుత్ లైన్ ఇళ్ళకు దూరంగా ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని స్థానిక యువతకి ఉపాధి ఉద్యోగ కల్పన తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఆవుల నాగిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడమ కంటి పిచ్చిరెడ్డి, ఎడమ కంటి పెద్ద రోషి రెడ్డి, మాదినేని వెంకటేశ్వరరావు( ఎర్రబాబు), దుగ్గెంపూడి శేశిరెడ్డి, గాదె వెంకటేశ్వర రెడ్డి, పాలెం లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హజరత్ జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముఖ్యమంత్రి సోదరుడు కొండల్ రెడ్డి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వాగతం
- అభిమానుల న్యాజ్ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, విశాల శ్రవణ్ రెడ్డి
- మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ సన్మానం





శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 20: (సి కె న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి షాద్ నగర్ నియోజక వర్గం కొత్తూరు మండలం లోని ఇన్ముల్ నర్వ గ్రామంలో హజరత్ జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. జేపీ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా అభిమానులు చేసిన న్యాజ్ ఫాతిహా కార్యక్రమాలకు ఆయన ప్రత్యేకంగా హాజరై ప్రార్థనలు జరిపారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నేత తాంద్ర కాశీనాథ్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఫరూక్ నగర్ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, కేశంపేట జెడ్పిటిసి విశాలా శ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పి. రఘు, మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి,కొండల్ రెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాజ్ ఫాతిహాకు సంబంధించిన చాధర్, పూలు, స్వీట్లను డప్పు వాయిద్యాల మధ్య వేడుకగా జహంగీర్ పీర్ దర్గాకు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కొండల్ రెడ్డికి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పది కాలాలపాటు సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.షాద్ నగర్ మైనార్టీ నాయకుడు జమృధ్ ఖాన్, వీర్లపల్లి శంకర్ తదితరుల అభిమానులు కార్యకర్తలు మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున జేపీ దర్గాకు తరలివచ్చారు. రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి రాక సందర్భంగా పలువురు ఆయనను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మైనార్టీ యువత దర్గకు తరలివచ్చి ప్రార్థనల అనంతరం భారీ సన్మానం చేశారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు సీఈఓ, దర్గా కార్యనిర్వహణ అధికారి తదితర అధికారులు సైతం సన్మానించారు. జమృద్ ఖాన్ ఆధ్వర్యంలో అభిమానులు పెద్ద ఎత్తున శాలువా పూలదండలతో కొండల్ రెడ్డి తదితరులను సన్మానాలతో ముంచెత్తారు. శంకర్ పై ఎల్లవేళలా ఆదరభిమానాలు ఉండాలని పలు అభిమానులు కొండల్ రెడ్డిని కోరారు. అనంతరం భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు..

# అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి.

- ఐటీడీఏ పిఓ ని కలిసిన ఎమ్మెల్యే మట్టా డాక్టర్ రాగమయి , మట్ట దయానంద్.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.సత్తుపల్లి నియోజకవర్గం లోని ఐటీడీఏ పరిధిలోని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఐ టి డి ఏ పి ఓ ని కలుసుకొని సుమారు 60 కోట్లు అభివృద్ధి నిధులు పనులు గురించి చర్చించి నిధులు మంజూరు గురించి పీ ఓ కి వినతి పత్రం అందించినరు, ఐ టి డి ఏ పరిధిలోని గ్రామాల్లో అభివృద్ధి జరిగేలా కృషి చేస్తాము అని, గ్రామ ల అభివృద్ధి జరగటం ఎంతో అవసరం వుంది అని తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి , మట్ట దయానంద్ తెలిపినారు.

# అన్ని రంగాలలో భారతదేశాన్ని ప్రపంచంలోనే బలమైన శక్తిగా మలచడమే కేంద్రప్రభుత్వం లక్ష్యం...



కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్






సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 20 :అన్ని రంగాలలో భారతదేశాన్ని ప్రపంచంలోనే బలమైన శక్తిగా మలచడమే కేంద్రప్రభుత్వం లక్ష్యమని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి రాజ్ కుమార్ సింగ్ అన్నారు.శనివారం నాడు బీబీనగర్ ఎయిమ్స్ లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గత పది సంవత్సరాలలో జరిగిన ప్రగతిని ప్రజల దగ్గరికి తీసుకు వెళ్ళడానికి, వారికి వివరించడానికి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్లు అందించడం జరిగిందని, విద్యుత్ లేని ఇల్లు లేదని అన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించామని, ప్రతి బీదవానికి పక్కా ఇల్లు అనే లక్ష్యంతో ఇప్పటివరకు మూడు కోట్ల మందికి పక్కా ఇండ్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. కోవిడ్ సమయంలో పేదవారికి ఉచిత బియ్యం ప్రారంభించామని, అదే పథకం ఇంకా కొనసాగుతున్నదని, ఈ పది సంవత్సరాలలో 25 కోట్ల మందిని బీదరికం నుండి పైకి తేవడం జరిగిందని, దురాక్రమలను తిప్పికొట్టామని, తీవ్రవాదాన్ని అంతమొందించామని అన్నారు.ప్రతి రంగంలో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలో మూడవ ఆర్థిక అభివృద్ధి చెందిన దేశంగా నిలిచామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించడం జరిగిందని,అలాగే జన ఔషధ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, పేదలకు వైద్య సహాయంలో భాగంగా ఎయిమ్స్ సేవలు విస్తృతం చేయడం జరిగిందని, ప్రతి రాష్ట్రంలో ఎయిమ్స్ నిర్మాణమే లక్ష్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రపంచంలో భారతదేశాన్ని బలమైన శక్తిగా మలచడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.తొలుత ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వికాస్ భాటియా ఎయిమ్స్ ద్వారా పేదలకు అందిస్తున్న వైద్య సేవలను వివరించారు. వికసిత్ భారత్ సంకల్ప్ లో భాగంగా ఆరు గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందని, పరీక్షలు వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని,అలాగే ఎయిమ్స్ వైద్య బృందాలుగ్రామాలలో పర్యటిస్తున్నాయని,వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తాము పథకాలు అమలు చేసుకున్న తీరును వివరించారు.కార్యక్రమంలో వసుంధర సమభావన సంఘం ఇతర 20 సంఘాలకు కలిపి మూడు కోట్ల రూపాయల రుణాల విలువగల చెక్కును కేంద్రమంత్రి చేతులుగా లబ్దిదారులకు అందించడం జరిగింది.కార్యక్రమంలో ముందుగా 2047 సంవత్సరం లోగా అభివృద్ధి, స్వాలంబన చెందిన దేశంగా నిలపడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని, ఏకత్వాన్ని బలపరుస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ శాఖ రూపొందించి పథకాల బ్రోచర్స్, క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరించారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్,కెనరా బ్యాంక్ ఏజీఎం శాంతి కుమార్, స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ జనరల్ మేనేజర్ ప్రఫుల్ల కుమార్, ఎయిమ్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బిపిన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామకృష్ణ, పప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాసాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన స్థానిక ఎస్సై




సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండల కేంద్రంలో శనివారం ప్రజాసాక్షి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా అని,నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని,ప్రజలను చైతన్యవంతం చేసి, సమస్యలను వెలికి తీసి, వాటిని పరిష్కారం చూపే దిశగా ప్రజా సాక్షి తెలుగు దినపత్రిక ముందుకు సాగాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రజా సాక్షి యాజమాన్యానికి,పత్రిక మిత్రులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ ఖాన్,మహిళా కానిస్టేబుల్ గాయత్రి,ఆంజనేయులు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డైరీ ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వేంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 20,**
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన ఐ ఎన్ టి యు సి 327. యూనియన్ డైరీ ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి టి పి ఎస్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు, నాయకులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తనవంతుగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తల, ఉద్యోగులు కృషివల్లే మన ప్రభుత్వం ఏర్పాటయిందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని ఐ ఎన్ టి యు సి 327 రాష్ట్ర సెక్రటరీ అబ్దుల్ మజీద్, రాష్ట్ర నాయకులు బి. కృష్ణా నాయక్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి టి పి ఎస్ నాయకులు పి సాంబ, ఎస్ శివ, ఎస్.కె తాజుద్దీన్, శంకర్, బి. బిచ్చ, కే. రామయ్య, లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి గట్టి పోటీని ఇస్తుంది.


**బిజెపి నాయకురాలు బానోతు విజయలక్ష్మి.**





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),**
నర్సంపేట మరియు ములుగు ప్రాంతాలలో పర్యటిస్తూ బిజెపి నాయకురాలు బానోత్ విజయలక్ష్మి ఈసారి తెలంగాణలో బిజెపి అత్యధిక ఎంపీ సీట్లు గెలుస్తుందని అన్నారు. అదేవిధంగా కేంద్రంలో కూడా అత్యధిక మెజారిటీతో అధికారంలోకి రాబోతుందని రోజురోజుకి బిజెపికి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని. కేంద్రంలో ప్రధాని మోడీ సుదీర్ఘంగా సమర్థవంతంగా పాలన చేస్తున్నారని తాను వారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానని చెప్పారు. పేదలు బడుగు బలహీన వర్గాల కోసం ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారని ఒక పైసా అవినీతి లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు పేదలకు చేరుతున్నాయని అన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రేమ్ పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ శ్యామ్ కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది.



**సికే న్యూస్ : కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల్ రిపోర్టర్ (చిలుక శంకర్ )**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బిచ్కుంద గ్రామానికి చెందిన. ప్రేమ్ నాయక్ పిఎసిఎస్ సొసైటీ డైరెక్టర్ శ్యామ్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# "పునాస" త్రైమాసిక సాహిత్య పత్రికను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి

- **రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:**తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమాలలో భాగంగా సాహితీవేత్తల కోసం ప్రత్యేకంగా 'పునాస' అనే సాహిత్య పత్రికను ప్రచురించడం శుభపరిణామం అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలోని తన చాంబర్లో తెలంగాణ సాహిత్య అకాడమీ ప్రచురించిన 'పునాస' త్రైమాసిక సాహిత్య పత్రికను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు తెలుగు సాహిత్యంలో సృజన శీలతను ప్రతిబింబించే లక్ష్యంతో తెలంగాణ సాహిత్య అకాడమీ పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ పత్రికలో అనేకమంది సాహిత్యకారులు రచించిన వ్యాసాలు, కథలు, కవిత్వంతో పాటు అనేక పుస్తకాల సమీక్షలు ప్రచురించడం బాగుందన్నారు రాష్ట్రంలో రచయితలు కవులు ఎంతో మంది ఉన్నారని, వారి నుంచి మరిన్ని రచనలను రావాల ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ తెలిపారు ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ , పర్యాటక శాఖ ఎండీ రమేష్ నాయుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి, సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ప్రజాసాక్షి క్యాలెండర్ ను ఆవిష్కరించిన స్థానిక ఎస్సై నాగరాజు




**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ఎం రమేష్**

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం ప్రతినిధి షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండల కేంద్రంలో శనివారం ప్రజాసాక్షి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధి మీడియా అని,నేటి సమాజంలో పత్రిక పాత్ర కీలకమైందని,ప్రజలను చైతన్యవంతం చేసి, సమస్యలను వెలికి తీసి, వాటిని పరిష్కారం చూపే దిశగా ప్రజా సాక్షి తెలుగు దినపత్రిక ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రజా సాక్షి యాజమాన్యానికి,పత్రిక మిత్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాకూబ్ ఖాన్,మహిళా కానిస్టేబుల్ గాయత్రి,ఆంజనేయులు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

## డిప్యూటీ సీఎం,మంత్రులను కలిసిన బేడ బుడగ జంగం జాతీయ నాయకులు






**సికే న్యూస్ :జనవరి 20 (మహబుబాబాద్ జిల్లా )**ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న బేడ బుడగ జంగాల సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ,ఎస్సీ,ఎస్టీ కమిషనర్ చైర్మన్, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని అఖిలభారత బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చింతల యాదగిరి,జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు లు కోరారు .బేడ బుడగ జంగాల సంఘ నాయకులు శనివారం హైదరాబాదులో ఆర్గనైజర్ కడమంచి ముత్తయ్య తో కలిసి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్ సీతక్క లను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చింతల యాదగిరి, తూర్పాటి పాండు లు మాట్లాడుతూ....స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బేడ బుడగ జంగాలు సామాజికంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందికి పైగా బేడ బుడగ జంగాలు ఉన్నారని, రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని గుర్తు చేశారు. రాజకీయ పదవుల పంపకాల్లో జంగాలకు అన్యాయం జరుగుతుందని, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బేడ బుడగ జంగాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. సామాజిక వర్గ సమస్యలపై అపార అనుభవం ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం శుభపరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో బేడ బుడగ జంగాల ప్రజలు, దళిత,పేద వర్గాలు అభివృద్ధి చెందుతాయనే సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో బేడ బుడగ జంగాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిత్తరి అనంతయ్య, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్ బోగోజు సురేష్ అకాల మరణం

**జర్నలిస్ట్ పార్థివదేహానికి మాజీమంత్రి ఘన నివాళి**

**సికే న్యూస్ : జనవరి 20 (మహబుబాబాద్ జిల్లా :**తొర్రూరు డివిజన్ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా నిరుపేదల సమస్యలను తన కలంతో బహిర్గతం చేస్తూ నిరుపేదల పక్షపాతిగా, నిస్వార్థ సేవకు నిదర్శనంగా, మృదుస్వభావిగా పేరు గడించిన స్వతంత్ర టీవీ తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్ బోగోజు సురేష్ శనివారం ఉదయం గుండెపోటుతో అకాల మరణం చెందగా పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి బోగోజు సురేష్ పార్థివదేహాన్ని తొర్రూరు పట్టణ కేంద్రంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సందర్శించి పూలమాలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ.. బోగోజు సురేష్ నిత్యం ప్రజా సమస్యలపై వెనుకంజ వెయ్యకుండా తన కలంతో గలమెత్తిన నిస్వార్థ విలేఖరి అని కొనియాడారు. అతని అకాల మరణం నిస్వార్థ వర్కింగ్ జర్నలిస్టులకు, నిరుపేద ప్రజలకు తీరని లోటని, సురేష్ అకాల మరణం తనను కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి దయన్న సురేష్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అకాల మరణం పొందిన సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు నా పరంగా, బిఆర్ఎస్ పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటామని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో జెడ్పి ఫ్లోర్ లీటర్ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మదనపల్లి రామచంద్రయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, నాయకులు తదితరులు ఉన్నారు.

శ్రీముఖి రెట్రో దుస్తుల్లో పోజులిచ్చింది




# వెంకీ చేతుల్లో నితిన్ కెరీర్..!



లవర్ బాయ్ నితిన్ కెరీర్ ఎప్పుడు హిట్లు ఫ్లాపులతో సమతూకం చేసుకుంటూ వస్తుంది. ఏ హీరోకి రానటువంటి ఫ్లాపులు నితిన్ కు వచ్చినా తిరిగి మళ్లీ ఫాంలోకి వచ్చి తన సత్తా చాటాడు. ప్రేక్షకులు తనని ఎలా చూడాలని అనుకుంటున్నారో కనిపెట్టిన నితిన్ ఆ పంథాలో సినిమాలు చేస్తూ వెళ్తున్నాడు. అయితే అందులో కొన్ని అతని టార్గెట్ రీచ్ అవుతుంటే మరికొన్ని మాత్రం వర్క్ అవుట్ అవ్వట్లేదు. లాస్ట్ ఇయర్ ఎన్నో హోప్స్ పెట్టుకున్న మాచర్ల నియోజకవర్గం సినిమా చేసిన నితిన్ ఆ సినిమా రిజల్ట్ తో షాక్ అయ్యాడు. చాలా గ్యాప్ తర్వాత కమర్షియల్ యాంగిల్ ట్రై చేసిన నితిన్ సక్సెస్ అవ్వలేకపోయాడు. ఇక రీసెంట్ గా ఎక్స్ ట్రాడినరీ మ్యాన్ సినిమాతో మరో ప్రయత్నం చేశాడు నితిన్. ఆ సినిమా కూడా ప్రేక్షకులను అలరించడంలో విఫలమైంది. రైటర్ గా ఎన్నో సూపర్ హిట్లు అందుకున్న వక్కంతం వంశీ డైరెక్టర్ గా మాత్రం సక్సెస్ అవ్వలేకపోతున్నాడు. అల్లు అర్జున్ తో చేసిన నా పేరు సూర్య కూడా భారీ హైప్ తో వచ్చి బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడగా నితిన్ ఎక్స్ ట్రాడినరీ మ్యాన్ కూడా ప్రేక్షకులను అలరించడంలో ఫెయిల్ అయ్యింది. నితిన్ సొంత బ్యానర్ లో తెరకెక్కిన ఎక్స్ ట్రాడినరీ మ్యాన్ సినిమా లాస్ ప్రాజెక్ట్ గా నిలిచింది. నితిన్ ప్రస్తుతం వెంకీ కుడుములతో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా అనౌన్స్ మెంట్ వచ్చి చాలా రోజులు అవుతున్నా దానికి సంబందించిన మిగతా డీటైల్స్ మాత్రం బయటకు రాలేదు. నితిన్ తో వెంకీ ఆల్రెడీ భీష్మ సినిమా తీసి హిట్ అందుకున్నాడు. నితిన్ మార్క్ కామెడీ ఎంటర్టైనర్ గా ఆ సినిమా సక్సెస్ అయ్యింది. మళ్లీ ఈసారి ఆ కాంబోలో అలాంటి హిట్టే ఆశిస్తున్నారు ఆడియన్స్.

ఛలో తో డైరెక్టర్ గా తన తొలి ప్రయత్నంతోనే హిట్ అందుకున్న వెంకీ కుడుముల సెకండ్ సినిమా భీష్మతో కూడా హిట్ కొట్టాడు. భీష్మ తర్వాత మళ్లీ నితిన్ తోనే తన థర్డ్ ప్రాజెక్ట్ ఫిక్స్ చేసుకున్నాడు వెంకీ. నితిన్ కూడా వెంకీ తో ఆల్రెడీ హిట్ ఉంది కాబట్టి అదే నమ్మకంతో మరో సినిమా చేస్తున్నాడు. మరి ఈ కాంబోలో వస్తున్న ఈ సినిమాపై ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

నితిన్ వెంకీ కుడుముల కాంబో రెండో ప్రాజెక్ట్ లో ముందు రష్మికను హీరోయిన్ గా అనౌన్స్ చేసినా సరే ఏమైందో ఏమో కానీ మళ్లీ అమ్మడు సినిమా నుంచి క్విట్ అయ్యింది. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నది తెలియాల్సి ఉంది.



అక్షర గౌడ ప్రెట్టీ లుక్స్

# సీనియర్లు చూస్తున్నా జూనియర్లు కరుణించడంలే!



సీనియర్లు ఎదురు చూస్తున్నా! జూనియర్లు కరుణించడం లేదు. తమ స్టోరీకి తగ్గట్టు మార్కెట్ ని బేస్ చేసుకుని సినిమాలు చేసే క్రమంలో సీనియర్ హీరోలకు పేరున్న దర్శకులు అవకాశాలు ఇవ్వడం లేదనిపిస్తుంది. నిజమే అందులో వాస్తవం ఉంది కదా? అనిపించక మానదు. చిరంజీవి.. నాగార్జున.. వెంకటేష్..బాలకృష్ణ ఎంత సీనియఝర్ హీరోలన్నది చెప్పాల్సిన పనిలేదు. ముగ్గురు ఒకేతరం హీరోలు. ఆ తర్వాత తరంలో చాలా మంది హీరోలొచ్చారు. వాళ్లతో పాటు ఈ సీనియర్లు పోటీ పడి సినిమాలు చేస్తున్నారు. కానీ జూనియర్ హీరోలతో పనిచేస్తోన్న పేరున్న కొందరు దర్శకులు మాత్రం సీనియర్ హీరోలతో సినిమాలు చేయడానికి ముందుకు రావడం లేదు. రాజమౌళి కొంత కాలంగా కేవలం పాన్ ఇండియా సినిమాలే చేస్తున్నారు. ఆ రేంజ్ హీరోలు ఎవరు ఉన్నారో చూసుకుని సినిమాలు చేస్తున్నారు. ఒక్కో సినిమాతో వేల కోట్లు వసూళ్లు రాబడుతున్నారు. ఇక త్రివిక్రమ్ ఇంకా పాన్ ఇండియా జోలికి వెళ్లలేదు. తెలుగు ప్రేక్షకుల్ని దృష్టిలో పెట్టుకుని సినిమాలు చేస్తున్నారు. ఆయన కథలన్ని నేటి జనరేషన్ హీరోల చుట్టూనే తిరుగుతున్నాయి. ఆ హీరోల్నే మళ్లీ మళ్లీ డైరెక్ట్ చేస్తున్నారు తప్ప! సీనియర్ల గురించి ఆలోచించ డం లేదు. అలాగే సుకుమార్ కూడా నేటి జనరేషన్ హీరోలతోనే సినిమాలు చేస్తున్నారు. ఎంత సేపు రామ్ చరణ్..బన్నీ..ఎన్టీఆర్ అంటున్నారు తప్ప సీనియర్ల గురించి ఆలోచించడం లేదు. ఇంకా పాన్ ఇండియాలో సక్సస్ అయిన మరికొంత మంది మేకర్స్ కూడా ఇండియా మార్కెట్ ని దృష్టి లో పెట్టు కుంటున్నారు తప్ప! సీనియర్లతో ఆసక్తి చూపించడం లేదు. దీంతో సీనియర్లు కాస్త వెనుకుబడుతున్నట్లే కనిపిస్తుంది. మరీ పూర్తిగా వెనుకబడకుండా జాగ్రత్త పడుతున్నారనుకోండి. ఇప్పటికే యంగ్ డైరెక్టర్లతో సినిమాలు చేయడం మొదలు పెట్టారు.